Date:23/01/2026

సోదర, సోదరీమణులకు నమస్తే,
ఈ రోజు సదస్సు లోని వాక్యములు పూజ్య బాబూజీ గారు 30.04.1980 న ఢిల్లీ లో తమ 81 వ జయంతుత్సవముల సందర్భం గా ఇచ్చిన సందేశము లోని వాక్యములు.

**In comparison to Reality, we are but a drop in the ocean of Almighty and somehow we should try to become a river from the drop.( Showers of Divine Grace).**

సత్ తత్వముతో పోల్చుకొనినచో మనము (వ్యక్తి) సర్వ శక్తివంతుడునగు మహా సాగరమందు ఒక బిందువు తో సమానమగును. మనమంతా ఏదో విధముగా, బిందువు (నీటిబొట్టు) స్థితి నుండి నదీ స్వరూపమును పొంద ప్రయత్నింపవలసియున్నది. (అమృత వర్షిణి).

పరమాత్మ మానవునిలో అంతర్యామిగా వున్నాడు. మనము మొదటిసారిగా ఈ ప్రపంచములో పుట్టినప్పుడు, ఏ మూలాధారము నుండి మనము వచ్చినామో అది పరిశుద్ధమైనది. కాబట్టి మనము కూడా పరిశుద్ధులుగా ఉండినాము. కాలం గడిచిన కొలది అసంఖ్యాకములైన జన్మల పరంపరలో, మన చుట్టూ స్థూలత్వమును సేకరించుకొన్నాము.
మనం అంతర్గతంగా వృద్ధి చెందినప్పుడు, బాహ్య, అంతరాలు రెండునూ ఒకటిగా అవుతాయి.

భగవంతుని గొప్పతనం ముందు, మానవుల శక్తి పరిమితము.మనం సర్వ శక్తిమంతుడైన భగవంతుడి సముద్రంలో ఒక బిందువులం. అపరిమితమైన, అనంతమైన దైవశక్తితో పోలిస్తే మానవుల ఉనికి లేదా ప్రాముఖ్యత చాలా, చాలా స్వల్పమైనది.

సముద్రంలో ఒక బిందువు, సముద్రంలో భాగమే అయినప్పటికీ, అది మొత్తం సముద్రం కాదు. అలాగే మనం దైవంలో భాగమే అయినప్పటికీ, మన ఉనికి, ఆయన ముందు అత్యంతస్వల్పమైనది. ఆ మహా సముద్రంలో కలిసిపోవడమే మన అంతిమ లక్ష్యం. ఆ ప్రయాణంలో మన చైతన్యాన్ని పెంచుకుంటూ, నదిలా ప్రవహించి, చివరికి ఆ దివ్యశక్తి లో లీనమైపోవడమే, ఈ బిందువు నుండి నదిగా మారడం. నది ఎప్పుడూ ఒకే చోట ఆగిపోదు. అది అన్నీ అడ్డంకులను దాటుకుంటూ మహా సముద్రం వైపు సాగిపోతుంది. అలాగే మనం కూడా ఒక బిందువులాగా నిశ్చలంగా ఉండిపోకుండా జ్ఞానం, మరియు భక్తి అనే మార్గంలో ప్రయాణిస్తూ పదుగురికి మేలు చేసే నదిగా మారాలి. నదియొక్క అంతిమ లక్ష్యం ఆ మహా సముద్రంలో కలవడమే. సముద్రంలో కలసిన తర్వాత నదికి ప్రత్యేకమైన పేరు ఉండదు. అది సముద్రమే అయిపోతుంది. అలాగే మనిషి తన పరిమితమైన ఆలోచనల నుండి బయట పడి, నిస్వార్థ కర్మలతో

నదిలా సాగితే, చివరకు ఆ 'పరమాత్మ ' అనే మహా సముద్రంలో ఐక్యమైపోతాడు.

నది అంటే ప్రవాహం, నిరంతర సేవ. నీరు అందరికీ అందించటం, ఎక్కడా ఆగిపోకుండా ముందుకు సాగిపోవడం.

పూజ్య బాబూజీ గారు మన లక్ష్యం గురించి, మనం నీటి బిందువు నుండి నదిగా మారడానికి ఎలా ప్రయత్నించాలి, మరియు మనల్ని మనం ప్రస్తుత స్థితి నుండి ఉన్నత స్థితికి ఏలా చేరుకోవాలి, ఒక నీటి బిందువు నుండి మనం ఒక నది గా మారగలమని, అది సహజమార్గ సాధనా పద్ధతి ద్వారా సాధ్యమౌతుందని ఒక భరోసా ను మనకు ఇచ్చారు.

"నదీనాం సాగరో గతిః అని అంటారు. అంటే అన్నీ నదులు ప్రవహిస్తూ , చివరికి సముద్రం లో విలీనమౌతాయని దాని అర్థం.

ఒక నీటి బిందువు నది గా మారే ప్రక్రియను, మనం భౌతికపరంగా, ఆధ్యాత్మికపరంగా చూడవచ్చు,

భౌతికపరంగా _ అనేక నీటి బిందువులు కలసి నదిగా రూపాంతరము చెంది మహా సముద్రం లో విలీనమవటం.

ఆధ్యాత్మికపరంగా _
మనము (వ్యక్తి) సర్వ శక్తివంతుడునగు మహాసాగరమందు ఒక నీటి బిందువైన మనము, సాధన, తపన ద్వార విస్తరణ (expansion)చెంది, నది గా పరివర్తన (Transformation ) చెందగలము. తన అస్థిత్వాన్ని కోల్పోయిన నది, ఆ మహాసాగరంలో లయమై, తానే సాగరమౌతుందన్న తీరున, మనం కూడ సాధన,మరియ తపన ద్వార పరమాత్మ లో లయం కాగలమని, అది పూజ్య బాబుజీ మహరాజ్ గారి సహజమార్గ పద్ధతి ద్వార సాధ్యమౌతుందని చెప్పారు.

ఇది కేవలం ఒక నీటి బిందువు గురించి కాదు, విశ్వంతో (పరమాత్మ తో ) మనకు ఉన్న సంబంధం. మనం ముందుగా తెలుసుకోవలసినది, మనం పరమాత్మ అనే, మరియు స్వీయ ఆవిష్కరణ వైపు ఆధ్యాత్మికప్రయాణం. మనం మహాసాగరంలో ఒక బిందువు లాంటి వాళ్ళము. నీటి బిందువు కి సాగరాని తేడా కేవలం పరిమాణం లోనే, కానీ మూలం ఒకటే. సాగరం నుండి విడివడిన నీటి బిందువు, సాగరానికి దూరంగా ఉన్నట్లు అనిపించినా, దాని మూలం, గుణం, మరియు స్వభావం ఒక్కటే. అలాగే మన మూలం కూడా ఆ పరమాత్మతత్వమే, ఆయనతో అనుసంధానమే. నది అన్ని అడ్డంకులు తట్టుకొని, అన్ని అవరోధాలు దాటుకొని చివరకు తన గమ్యమైన ఆ మహా సాగరంలో లయమైనట్లు, సాధన, తపన, ద్వార ఆత్మ, పరమాత్మ లో ఐక్యత పొందటమే మన లక్ష్యం.

ఒక నీటి బిందువు నుండి నది గా ఏలా మరాలి, మరియు దీనిని సాధించటానికి వున్న అవరోధాలు_ మన వ్యక్తిగత వలయం, కర్తృత్వ భావన, నేను, నాది అనే భావన, అనవసరమైన అనుబంధం, అహంకారము, పక్షపాత వైఖరి, ప్రతికూలవైఖరి etc.,మొదలైనవి వదలుకోవాలి. అంత సులభంగా వాటి నుండి బయటపడటం అసాధ్యం.

పూజ్య బాబూజీ గారి సహజమార్గ సాధన పద్ధతి ద్వార, Meditation, cleaning, A&B points Meditation, 9 'o clock prayer, Bedtime prayer, Individual sittings, Satsanghs ద్వార లభించే ప్రాణాహుతి వలన మనలోని నిక్షిప్తమై ఉన్న దివ్యత్వం జాగృతమై, విస్తరణ చెంది, దిన దినాభివృద్ధి చెందుతూ, తత్ ద్వార నిస్వార్ధ సేవ ,పంచుకోవటం , త్యాగగుణం, సహజ గుణాలై, సోదర భావంతో ,సహకారభావనల తో , నది అందరికి ఉపయోగపడుతూ తన లక్ష్యమైన ఆ మహాసాగరం లో విలీనమైనట్లు, మనం కూడా, మన మూలంమైన, మన ఆత్మ స్వరూపుడు, సర్వ శక్తివంతుడునగు , ఆ పరమాత్మ లో ఐక్యత పొందుదుము గాకా !!! తథాస్తూ.

నమస్తే. M.S. Lakshmi.

Namasthe,
M S Lakshmi